
ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 19 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 1 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



### ఉద్రిక్తతల వేళ కేంద్రం
## కీలక నిర్ణయం

**జాతీయ భద్రతా సలహా బోర్డు పునరుద్ధరణ**
**బోర్డు చైర్మన్‌గా రా మాజీ చీఫ్ అలోక్ జోషి నియామకం**
**మరో ఏడుగురు సభ్యులకు చోటు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం):**

పహల్గామ్ దాడితో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాతున్న వేళ జాతీయ భద్రతా సలహా బోర్డును కేంద్రం పునరుద్ధరించింది. బోర్డు ఛైర్మన్‌గా రా మాజీ చీఫ్ అలోక్ జోషిని నియమించింది. ఏడుగురు సభ్యులతో ఏర్పాటు చేసిన ఈ బోర్డులో విశ్రాంత మిలిటరీ, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు ఉన్నారు. బోర్డు సభ్యులుగా సిన్హా

..మిగతా 2లో

### కులగణనపై
# తెలంగాణ మాట చెల్లింది

### కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం
### కేంద్రానికి సిఎం రేవంత్ కృతజ్ఞతలు

**హైదరాబాద్, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం):** కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర క్యాబినెట్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నిర్ణయంతో రాహుల్ గాంధీ విజన్ సాకారం కాబోతోందని పేర్కొన్నారు. రాహుల్ విపక్షంలో ఉండి కూడా కేంద్ర విధానాన్ని ప్రభావితం చేశారు. దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే. రాహుల్ విజన్‌తో రాష్ట్రంలో కులగనణ చేపట్టాం. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాడింది. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు దిల్లీలోనూ ఆందోళన చేశారు. తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోందని మరోసారి రుజువైందని అన్నారు.కులగణనపై కేంద్రం తీసుకున్న నిర్ణయం పై తాజాగా స్పందించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కులగలను చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని, భారత్ జోడో యాత్రలో చెప్పిన మాట ప్రకారం కులగణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం అసెంబ్లీ తీర్మానం చేశామని, ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ విజన్ అమలులోకి వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ నిర్ణయాన్ని దేశం అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందని, కులగణన చేయాలని కేంద్ర నిర్ణయించడానికి స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. ఈ విషయమై సీఎం ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జాతీయ జనగణన లో కుల గణన చేర్చడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం

..మిగతా 2లో





### జనాభా లెక్కలతోనే
# కులగణన

**కేంద్రకేబినేట్ కీలక నిర్ణయం**
**సరిహద్దు ఉద్రిక్తతలో పాటు పలు అంశాలపై చర్చ**
**వివరాలు వెల్లడిరచిన మంత్రి అశ్వినీ వైష్ణవ్**
**పలు రాష్టాల్లో సర్వే అస్పష్టతగా ఉందని వ్యాఖ్య**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం):**
దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్టాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ విడియాకు వెల్లడిరచారు. రాజకీయ

..మిగతా 2లో



### పీవోకేను స్వాధీనం చేసుకోవడమే
## పరిష్కారం

**భారత్‌కు బ్రిటిష్ ఎంపీ సూచన**
**కశ్మీర్ సమస్యను పరిష్కరించాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలని భారత సంతతి బ్రిటిష్ ఎంపీ**

2

### కులగణనకు
## తెలంగాణ రోల్ మోడల్

**తమ డిమాండ్‌కు కేంద్రం తొలగ్గింది**
**విపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం):**

కులగణన చేపట్టాలన్న తమ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కింపుతో పాటు- కుల గణన చేస్తామని బుధవారం సంచలన ప్రకటన చేసింది. అయితే, ఈ నిర్ణయంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కాంగ్రెస్ ఒత్తిడి మేరకే కేంద్రం తలొగ్గిందని, కుల గణనకు అంగీకరించిందని ఆయన అన్నారు. మేము కుల గణన నిర్వహిస్తామని పార్లమెంట్‌లో చెప్పాము. 50 శాతం రిజర్వేషన్ పరిమితిని కూడా రద్దు చేస్తామని అన్నాము. నరేంద్రమోడీ కేవలం 4 కులాలు ఉన్నాయని మాత్రమే చెప్పేవారు. ఏం జరిగిందో తెలియదు కానీ, 11 ఏళ్ల తర్వాత కులగణనను



ప్రకటించారని అన్నారు. కులగణనపై ఎంత -టైమ్ పడుతుందో కావాలని, దీనిపై మరింత తెలుసుకోవాలని అనుకుంటున్నామని అన్నారు. ఇది మొదటి అడుగు మాత్రమే అని, తెలంగాణ

..మిగతా 2లో



# అప్పన్న సన్నిధిలో అపశృతి

**గోడకూలి ఏడుగురు భక్తుల మృతి**
**నిజరూప దర్శనం కోసం వచ్చి మృత్యువాత**
**భారీ వర్షంతో తడిసిన గోడ కూలడంతో ప్రమాదం**
**సహాయ కచర్యలను పర్యవేక్షించిన మంత్రులు**
**మృతదేహాలు కెజిహెచ్‌కు తరలింపు**
**క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో చికిత్స**

**విశాఖపట్నం, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం):**

సింహాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. చందనోత్సవం వేళ అప్పన్న సన్నిధిలో అపశృతి చోటుచేసుకుంది. రూ. 300 టికెట్ కౌంటర్ దగ్గర గాలి, వానకు గోడ కూలిపోయింది.ఈ ఘటనలో ఏడుగురు భక్తులు మృతి చెందారు. మరో 10 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. శిథిలాల కింద మరికొందరు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. సంఘటన ప్రదేశానికి

..మిగతా 5లో

# ఇంట్లోకి దూసుకెళ్లిన కారు

**ఐదుగురు వైద్య విద్యార్థులు సహా ఆరుగురి మృతి**
**నెల్లూరులోని కోవూరు మండలం పొతిరెడ్డిపాలెంలో కారు బీభత్సం**



**కోవూరు, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం):**

నెల్లూరు జిల్లా కోవూరు మండలంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. కారు బీభత్సం సృష్టించిన ఘటనలో ఆరుగురు మృతి చెందారు. పొతిరెడ్డిపాలెం వద్ద ఓ ఇంట్లోకి కారు దూసుకెళ్లడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. ముంబయి జాతీయ రహదారిపై ఉన్న పెట్రోల్‌బంకు వద్దకు రాగానే అదుపుతప్పిన కారు ఓ ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆ ఇంట్లో నివసిస్తున్న వెంకట రమణయ్య (50) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు వైద్య విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. బుచ్చిరెడ్డి పాలెంలో తమ స్నేహితుడి సోదరి నిశ్చితార్థానికి వెల్లి

..మిగతా 2లో

### కర్రెగుట్టలను
## స్వాధీనం చేసుకున్న బలగాలు

**జాతీయ జెండా ఎగురేసిన జవాన్లు**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం):**

తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలోని కర్రెగుట్టల్లో మావోయిస్టు నేతలను లక్ష్యంగా చేసుకొని చేపట్టిన ఆపరేషన్ 9వ రోజుకు చేరుకుంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా కర్రెగుట్టలను భద్రతాబలగాలు తమ అధీనంలోకి తెచ్చుకున్నాయి. కర్రెగుట్టపై పూర్తి పట్టును సాధించడంతో ఆపరేషన్ కగార్ సక్సెస్ అయింది. 10 వేలకు పైగా సాయుధ బలగాలలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. వేల అడుగుల ఎత్తులోని

..మిగతా 2లో

# జనాభా లెక్కలతోనే కులగణన




మొదటి పేజీ తరువాయి...

వ్యవహారాల కేబినెట్ కమిటీనిసూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడిరచారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించా యన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. ఇందులో పారదర్శకత లేదన్నారు. కేవలం రాజకీయకారణాలతో చేసినందున స్పష్టత లేదన్నారు. అందుకే తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల పక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించి ముఖ్యంగా దృష్టిపెట్టిన కేంద్ర మంత్రివర్గం ఈ అంశంతో పాటు, దేశ వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ విరీడియాకు వెల్లడిరచారు. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేస్తామని కేంద్రం పేర్కొంది. పారదర్శకంగా కులగణన జరగాలని కేంద్రం భావిస్తోంది. ఇందు కోసం సర్వేలపై ఆధారపడకుండా జనాభాలెక్కలలోనే ఈ విషయం నిర్ధారణ చేసుకుంటే సామాజిక సమతుల్యతకు ఆస్కారం లభిస్తుందని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సర్కార్లు తీసుకొచ్చే సర్వేలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, దీని వల్ల సమాజ శ్రేయస్సు దెబ్బతినే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అందుకే తదుపరి జనాభా లెక్కల్లో కుల సర్వేను కూడా చేర్చాలని కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. భారత్‌-పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. ఇదే క్రమంలో బుధవారం భద్రతపై కేబినెట్ కమిటీ, అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.

# కులగణనకు తెలంగాణ రోల్ మోడల్

మొదటి పేజీ తరువాయి...

కుల గణన కేంద్ర ప్రభుత్వానికి ఒక నమూనాలా, బ్లూ ప్రింట్‌గా మారవచ్చని ఆయన అన్నారు. కుల గణనకు ఈ ప్రభుత్వానికి మేము మద్దతు ఇస్తున్నామని, కుల గణనకు రెండు ఉదాహరణలు ఒకటి తెలంగాణ, రెండోది బీహార్ అని, ఈ రెండింటి మధ్య చాలా తేడా ఉందని రాహుల్ చెప్పారు. కుల గణన ద్వారా రిజర్వేషన్లు మాత్రమే కాదని, కొత్త అభివృద్ధి నమూనాను తీసుకురావడమే తమ దృక్పథమని అన్నారు. దేశంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు వారి భాగస్వామ్యం ఎంత అనేది కుల గణన ద్వారా కనుగొనబడుతుందని చెప్పారు. ఆర్టికల్ 15(5) ప్రకారం, ప్రైవేట్ విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు ఇప్పటికే చట్టంగా ఉందని, ఎన్డీయే బీజేపీ ప్రభుత్వం దీనిని అమలు చేయాలని రాహుల్ గాంధీ కోరారు. ఉగ్రవాదంపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ కేంద్రాన్ని కోరారు. పెహల్గామ్ దాడికి పాల్పడినవారు సరైన మూల్యం చెల్లించుకోవాలని, ఉగ్రవాదంపై పోరుకు తమ మద్దతు ఉంటు-ందని చెప్పారు. ప్రధాన మంత్రి ఊగిసలాడకూడదని, అరకొర చర్యలు తీసుకోరాదని, పెహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారిని అమరవీరులుగా గుర్తించాలని కోరారు. ఈ విషయాన్ని బాధిత కుటు-ంబీకులు తన ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేసినట్లు- వెల్లడించారు.



# కర్రెగుట్టలను స్వాధీనం చేసుకున్న బలగాలు

మొదటి పేజీ తరువాయి...

కర్రెగుట్టల్లో శిఖరం వరకు చేరుకున్న బలగాలు బుధవారం జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ కనిపించాయి. సీఆర్‌పీఎఫ్ నేతృత్వంలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన డీఆర్‌జీ, బస్తర్ ఫైటర్స్, కోబ్రా బలగాలు పెద్ద సంఖ్యలో తెలంగాణ సరిహద్దులోని కొత్తపల్లి నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని పూజారికాంకేరు, నంబి, గల్‌గం, నడిపల్లి ల్లో పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపడుతున్నాయి. ఈ ఆపరేషన్‌నేరుగా ఐబీ చీఫ్ రాయపూర్ నుంచి పర్యవేక్షించారు. ఇప్పటికే కర్రెగుట్టను పోలీసు భద్రతా బలగాలు అష్టదిగ్బంధనం చేసి ఆ ఏరియాల్లో మావోయిస్టులు అమర్చిన 150కు పైగా ఐఈడీలను స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఆపరేషన్ తో పాత టీమ్ ను వెనక్కి రప్పించి.. రంగంలోకి కొత్త టీ-మ్ పంపిస్తున్నారు.

# కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

మొదటి పేజీ తరువాయి...



ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగి చట్టం చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి పంపింది. కేంద్ర ప్రభుత్వం బీసీ లకు తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశామని పొన్నం తెలిపారు. కులగణన చేసి తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందని, ఇప్పుడే కేంద్ర ప్రభుత్వ జన గణన ద్వారా జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని ప్రకటించింది. ఇది తెలంగాణ ప్రభుత్వ, ప్రజల విజయమని ఆయన అన్నారు. 1931లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగిందని.., ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయం సహకరించిన ముఖ్యమంత్రికి ,ఉప ముఖ్యమంత్రికి సహచర మంత్రులకు, పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయం ఆలస్యమైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలని, రాబోయే జనగణనలో కుల గణన చేస్తామని చెప్పడం బలహీన వర్గాల మంత్రిగా మీకు అభినందనలు కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారు.

# సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దు

## టిజిపిఎస్సీ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ

హైదరాబాద్, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం): తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. గ్రూప్ 1 వ్యవహారంపై టీజీపీఎస్సీ అప్పీల్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులును రద్దు చేయాలంటూ టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ బెంచ్‌లో విచారణ దృష్ట్యా జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం విచారణను గురువారానికి వాయిదా వేసింది. గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు ఆరోపించారు. దీనిపై ఇటీ-వల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు మాత్రం అవకాశం కల్పించింది.

# పీవోకేను స్వాధీనం చేసుకోవడమే పరిష్కారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం):

పహల్గాం ఉగ్రదాడిని దేశ ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై తాజాగా భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ దేశాయ్ స్పందించారు. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని భారత ప్రభుత్వానికి సూచించారు. అదొక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. ఉగ్రవాదులను శిక్షించడానికి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే.. భారత్ కఠినంగా జవాబివ్వాలని కోరారు.

**పాక్ చెత్త పనిపై సమాధానం దాటేసిన అమెరికా..!**

పీఓకే ఎప్పటికీ భారత్‌దే అని మేఘనాథ్ దేశాయ్ అన్నారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడి చాలా క్రూరమైనదని ఆవేదన వ్యక్తంచేశారు. కశ్మీర్ వివాదంలో ఈ ఘటనే చివరిది కావాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తాను నమ్ముతున్నానని అన్నారు. కశ్మీర్‌లో ఉన్న సమస్యల్ని శాశ్వతంగా పరిష్కరిస్తానని ప్రధాని ఇప్పటికే పలుమార్లు చెప్పారని గుర్తు చేశారు.

**ఉగ్రవాద నిర్మూలనలో భారత్‌కు సహకరిస్తాం: బ్రిటన్**

పహల్గాం ఉగ్రదాడి నేరస్థులకు కఠిన శిక్ష విధించాలని తాము భారత్‌ను కోరుతున్నట్లు బ్రిటన్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ పేర్కొంది. ఉగ్రవాద నిర్మూలనలో న్యూదిల్లీకి తాము ఎప్పటికీ అండగా ఉంటామని తెలిపింది. పహల్గాం ఘటనకు వ్యతిరేకంగా ఇటీవల లండన్‌లో భారతీయులు నిరసన చేపడుతున్న సమయంలో అక్కడి పాకిస్థాన్ హైకమిషన్ అధికారి వారిని బెదిరిస్తున్నట్లు ఉన్న వీడియో తమను ఆందోళనకు గురి చేసిందని తెలిపింది. దీనిపై విచారణ జరుపుతున్నామని వెల్లడించింది. ఇరుదేశాలతో తమకు సత్సంబంధాలు ఉన్నందున వారి మధ్య ఉద్రిక్తతలు చెలరేగాలని తాము కోరుకోవట్లేదని పేర్కొంది. కశ్మీర్ ప్రజల నిర్ణయాన్ని పరిగణనలోకి తీసుకొని.. వారు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడాన్ని భారత్-పాక్ తమ బాధ్యతగా భావించాలని సూచించింది.



పాపిశెట్టి కార్తీక్, ఎన్ కార్తికేయ, మానస

# రాజేంద్రనగర్ సర్కిల్ ప్రభుత్వ పాఠశాలలలో టాపర్ లు వీరే

బుద్వేల్, ఏప్రిల్ 30(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులైనారు. బుదవారం విడుదల చేసిన ఫలితాలలో ఇంగ్లీష్ మీడియంలో గణేశ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పాపిశెట్టి కార్తీక్ 584 మార్కులతో సర్కిల్ లోనే టాపర్ గా నిలిచారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.కార్తీకేయ 553 మార్కులు సాదించి సెకండ్ టాపర్ గా నిలిచారు. పద్మశాలిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెం దిన మానస 551 మార్కులు సాదించింది. మైలారేవుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీలేఖ కు 535 మార్కులు, బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నందిని కి 528 మార్కులు, అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.వసంత కు 513 మార్కులు వచ్చాయి.

**తెలుగు మీడియం లో....**

మైలార్దేవుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రాజ్ కుమార్ కు 513 మార్కులు వచ్చాయి. రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన జె.సునీత కు 468 మార్కులు, అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మేతరి గాయత్రీ కి 431 మార్కులు, బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన టబస్సుమ్ కు 413 మార్కులు, పద్మశాలిపురం కు చెందిన మల్లేశ్ కు 403 మార్కులు సాదించి టాపర్ లుగా నిలిచారు. వారిని మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అభినందించారు

# ఉద్రిక్తతల వేళ కేంద్రం కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి...

సింగ్, మోంటీ ఖన్నా, మాజీ రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్, మాజీ అధికారి వెంకటేశ్ వర్మలకు చోటు కల్పించింది.

**మోదీ నివాసంలో కీలక సమావేశాలు**

మరోవైపు పహల్గాం ఉగ్రవాద దాడి తరువాత ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో బుధవారం కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ, రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (%జబ్రూూ%), ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశాలు జరిగాయి. పాక్‌తో ఉద్రిక్త పరిస్థతుల నేపథ్యంలో మోదీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు పాల్గొన్నట్లు తెలుస్తోంది.

**రెండో సారి సీసీఎస్ సమావేశం**

భారత పర్యటకులపై పహల్గాంలో ముష్కరులు రెచ్చిపోయిన తర్వాత రెండోసారి కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ సమావేశం జరిగింది. అంతకుముందు ఏప్రిల్ 23న ఓసారి జరిగింది. జమ్ముకశ్మీర్‌లో విజయంతంగా ఎన్నికలు నిర్వహించడం, అక్కడ అభివృద్ధి, ఆర్థిక వృద్ధి, స్థిరమైన పురోగతిని ఓర్వలేకే ముష్కరులు పహల్గాంలో రెచ్చిపోయారని అభిప్రాయపడ్డారు. ఆ తర్వాత పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదానికి మద్దతు ఇస్తుందని, సింధూ జలాల ఒప్పందాల రద్దు సహా పలు కఠిన నిర్ణయాలు తీసుకున్నారు.



**కీలక భద్రతా సమావేశం**

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో మంగళవారం కీలక భద్రత సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్‌తో పాటు త్రివిధ దళాల అధిపతులు పాల్గొన్నారు. ఈ క్రమంలో భారత సాయుధ దళాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉందని ప్రధాని మోదీ తెలిపారు. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ప్రకటించారు.

# ప్రతి రైతుకు వ్యవసాయ పరిశోధన ఫలితాలు చేరాలి

## కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆన్ లైన్ లో రాజేంద్రనగర్ లోని ఐసీఏఆర్ సంస్థల అధిపతులకు దిశానిర్దేశం




ఐ సీ ఏ ఆర్ ఉన్నతాధికారులతో సమావేశమైన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

బుద్వేల్ ఏప్రిల్ 30(ప్రభాత ఉదయం) : కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బుధవారం న్యూఢిల్లీలోని ఆయన కార్యాయలంలో వ్యవసాయ పరిశోధనలు, ఆవిష్కరణలు బలోపేతం చేయడానికి ఓ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ మంగీలాల్ జాట్ తో పాటు వ్యవసాయ రంగ ప్రముఖులు పాల్గొన్నారు. అదే సమయంలో వర్చువల్ విధానంలో రాజేం ద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ(ఐఐఆర్ ఆర్), జాతీయ చిరుదాన్యాల పరిశోధన సం స్థ(ఐఐఎంఆర్), జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వాహణ సంస్థ (నార్మ్), జాతీయ నూనెగిం జల పరిశోధన సంస్థ (ఐఐఓఆర్), నేషనల్ ఇనిస్టిట్యూట్ అఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్(ఎన్ఐపీహెచ్ఎం), నేషనల్ బ్యూరో ఫర్ ప్లాంట్ జెనిటిక్ రీసెర్చ్ (ఎన్ బీ పీ జీఆర్), ప్రాజెక్ట్ డైరెక్టరేట్ అన్ ఫౌల్ట్రీ (పీడీపీ) సంస్థల డైరెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పిన సూచనలను విన్నారు. కేంద్రం ప్రవేశపెడుతున్న పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడానికి వ్యవసాయ రంగంలో పరిశోధన, ఆవిష్కరణలు ప్రధానమైనవన్నారు. ఖరీఫ్ విత్తే సమయంలో రైతులు సోయాబీన్ పం డించాలని కేంద్ర మంత్రి సూచించారు. గోదుమ, వరి తో పాటు పప్పుధాన్యాలు, నూనెగింజలు, పత్తి, ముతక దాన్యాల ఉత్పత్తిని పెంచడమే లక్ష్యంగా పరిశోదనలు జరగాలన్నారు. సహజ వ్యవసాయాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగాలన్నారు. సాయిల్ హెల్త్ కార్డులను అర్థవంతంగా ఉపయోగించాలన్నారు. రైతులకు ఎరువుల వాడకం పట్ల సరైన అవగాహన కల్పించాలన్నారు. చివరి రైతు సంపన్నుడైనప్పుడే నిజంగా భారత దేశం అభివృద్ధి చెందింది అనే సంకల్పం కలుగుతుందన్నారు. నాణ్యత గల విత్తనాలను అభివృద్ధి చేయడానికి ప్రాధాన్యత ఇస్తు అంకిత భావంతో పనిచేయాలని కేంద్ర మంత్రి సూచించారు. ఐసీఏఆర్ చేపడుతున్న సాంకేతికత, ఆవిష్కరణల ప్రయోజనాలు చిన్న రైతులకు చేరాలన్నారు. చిన్న రైతులకు నాణ్యత గల విత్తనాలు సకాలంలో అందజేయాలన్నారు. నూతన వంగడాల రూపకల్పన, భూసార పరీక్షల కిట్, కృషి విజ్ఞాన కేంద్రాల పనితీరును మెరుగుపరచడం లాంటి విషయాలపై దృష్టి సారించాలన్నారు.



కె నారాయణ దంపతులను సన్మానిస్తున్న వేము వందనం, దాసరి రమేష్ లు

## కె. నారాయణ దంపతులకు సన్మాణం

బుద్వేల్, ఏప్రిల్30(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం హెల్త్ సెంటర్ లో ఫార్మసిస్ట్ గా పనిచేస్తు బుధవారం ఉద్యోగ విరమణ పొందిన కె. నారాయణ తో పాటు ఆయన సతీమణి మెర్సీ సుభాషిణీలను వర్శిటీ ఉద్యోగులు, శాస్త్రవేత్తలు ఘనంగా సన్మానించారు. కె.నారాయణ ను విశ్రాంత ఉద్యోగి, దళిత నాయకులు వేము వందనం తో పాటు విశ్రాంత ఎస్ఐ దాసరి రమేశ్ లు సైతం ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు.

## కేంద్ర క్యాబినెట్ బిసి రిజర్వేషన్లపై తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన సంఘాలు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 30(ప్రభాత ఉదయం) కేంద్ర క్యాబినెట్ బుధవారం బిసి రిజర్వేషన్లపై తీసుకున్న నిర్ణయం పట్ల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం బీసీ ఉద్యోగ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కేంద్ర ప్రభుత్వము క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయానికి తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యా బిసి ఉద్యోగుల సంఘం సంతోషం వ్యక్తం చేసింది. దేశవ్యాప్త కుల గణన చేయడంతో పాటు బీసీలకు రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్ను సవరన చేసి బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 50 శాతానికి రిజర్వేషన్ పెంచాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ముందుగా తెలంగాణ ప్రభుత్వము జనాభా లెక్కలు చేసి విద్యా ఉద్యోగ రంగాల్లో మరియు రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం వాటా కల్పించాలని అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపిన 42 శాతం రిజర్వేషన్ కి పార్లమెంట్లో బిల్లు పాస్ చేసి చట్టం తీసుకువచ్చి నా తరువాతనే జనాభా లెక్కలు చేసి అన్ని రాష్ట్రాలలో 50 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలని మరొకసారి కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది ఎన్నో సంవత్సరాల నుండి బీసీ ఉద్యమ నాయకుల పోరాటానికి న్యాయమైన డిమాండ్ ను నరేంద్ర మోడీ గారు కేంద్ర ప్రభుత్వము తెలంగాణ సమాజానికే కాకుండా భారతదేశానికి ఒక దిక్సూచిగా నిలవాలని కోరుకోవడం జరుగుతుంది జనాభా లెక్కల విషయంలో కీలకంగా పోరాటం చేసిన తెలంగాణ ముఖ్య నాయకులు జాతీయ బీసీ సంఘాల అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారికి అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగుల సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగులు అధ్యక్షులు బిక్షపతి ప్రధాన కార్యదర్శి దశరథ ఎం రమేష్ కృష్ణ కవిత సంతోష్ గౌడ్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



## పదో తరగతి ఫలితాల్లో వరంగల్ జిల్లాకు 23వ స్థానం

### బాలికలదే ఉత్తీర్ణతలో పై చేయి...!

వరంగల్ ఏప్రిల్ 30, (ప్రభాత ఉదయం బ్యూరో): తెలంగాణ రాష్ట్రంలో బుధవారం పదో తరగతి పరీక్ష ఫలితాలు ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. వరంగల్ జిల్లా విద్యార్థులు ఉత్తీర్ణతలోప్రతిభ కనపరిచారు .జిల్లా వ్యాప్తంగా మొత్తం 9 ,295 మంది పరీక్షలు రాశారు. అందులో 8 ,588 పాస్ అయ్యారు .4 ,779 మంది బాలురు లో 4,329( 91.42%) శాతం నమోదయింది. 4, 446 మంది బాలికలు పరీక్షలు రాయగా 4,219 పాసయ్యారు.( 94. 89) శాతం నమోద యింది. వరంగల్ జిల్లా 93. 09 పాస్ పర్సంటేజ్ తో 23వ స్థా నం లో నిలిచింది. పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి .విద్యార్థులు మే 16 లోపు స్కూళ్లలో ఫీజు చెల్లించాలి. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించనున్నారు. విద్యార్థులు రీకౌంటింగ్ చేయించు కోవాలనుకుంటే ఒక్కో సబ్జెక్టుకు రూపాయలు 500 ,రీ వెరిఫికేషన్కు రూపాయలు 1000 చెల్లించాల్సి ఉంటుంది. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం ఎదురు చూడకుండా సప్లమెంటరీ పరీక్షలు రాయా లని బోర్డు సూచించింది.




## ఏవీఎస్ రెడ్డి కాలనీలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

### ఏవీఎస్ రెడ్డి కాలనీ లో 15 అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసిన రెవెన్యూ, హెచ్ఎండీఏ అధికారులు

బుద్వేల్, ఏప్రిల్30(ప్రభాత ఉదయం) : ప్రభుత్వ స్థలాలలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టినా, ఎప్పుడో ఒకప్పుడు కూల్చివేయడం తధ్యం అని రాజేంద్రనగర్ తహసీల్దార్ బొమ్మ రాములు తెలిపారు. రాజేంద్రనగర్ ఏవీఎస్ రెడ్డి కాలనీని అనుకుని ప్రభుత్వ, హెచ్ఎండీఏ స్థలాలలో నిర్మించిన 12 అక్రమ నిర్మాణాలను, మూడు బేస్మిట్లను బుధవారం హెచ్ఎండీఏ తహసీల్దార్ దివ్య తో కలసి కూల్చివేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ తహసీల్దార్ బొమ్మ రాములు మాట్లాడుతూ, ఏవీఎస్ రెడ్డి కాలనీని అనుకుని గతంలో ఒక సారి అక్రమ నిర్మాణాలను తొలగించడం జరిగిందన్నారు. తిరిగి నిర్మించారని మళ్లీ వాటిని కూల్చివేసామన్నారు. తిరిగి ఎవరైన అక్రమ నిర్మాణాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజేంద్రనగర్ మండలంలో ఎక్కడ అక్రమ నిర్మాణాలు చేపట్టినా సహిం చేది లేదన్నారు. ప్రతి ప్రభుత్వ భూమి గురించి సర్వే చేసి రికార్డులలో పొందుపరిచామని, అ స్థలాలలో ఎలాంటి అక్రమణలు జరిగిన కూల్చివేస్తామన్నారు. ప్రభుత్వ స్థలాలను ఎవరు అమ్మినా కొనుగోలు చేయవదని సూచించారు.




## తమ కుమార్తె ధ్యుతి శ్రీ కి మిఠాయి తినిపించి అభినందిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ ఎం బాలసుబ్రమణ్యం సౌజన్య దంపతులు

**బుద్వేల్, ఏప్రిల్ 30(ప్రభాత ఉదయం): పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్తాపూర్ శ్రీ చైతన్య హై స్కూల్ లో చదువుతున్న ధ్యుతి శ్రీ 545 మార్కులు సాధించి పాఠశాలలో సెకండ్ టాపర్ గా నిలిచారు. ఈ సందర్భంగా ధ్యుతి శ్రీ ని తల్లిదండ్రులు సీనియర్ జర్నలిస్ట్ అయిన ఎం బాలసుబ్రమణ్యం - సౌజన్యలు అభినందించి మిఠాయిలు తినిపించారు.**



షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, ఆర్డీవో వెంకట్ రెడ్డి, తహసిల్దార్ బొమ్మ రాములు

## రూ.5.65 కోట్ల కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

బుద్వేల్, ఏప్రిల్ 30(ప్రభాత ఉదయం) : షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మీ పథకాల ద్వారా 624 మ ంది లబ్దిదారులకు బుధవారం రూ. 5, 65, 65, 424 కోట్లను పంపిణీ చేయడం జరిగిందని రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తెలిపారు. బుదవారం రాజేంద్రనగర్ లోని గ్రామీణాభివృద్ధి సం స్థలో జరిగిన కార్యక్రమంలో 162 మంది కళ్యాణలక్ష్మీ చెక్కులను, 462 షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేదింటి అడపిల్లల పెళ్లిళ్లకు ఈ పథకం ఎంతగానో దోహద పడుతుందన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను రాజేంద్రనగర్ సర్కిల్ లో ఎక్కువ మంది సద్వినియోగం చేసుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ అర్డీవో వెంకట్ రెడ్డి, తహసీల్దార్ బి.రాములు, గుడి మల్కాపూర్, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్లు తలారి మల్లేశ్, వేణుగౌడ్, నాయకులు విన్.ధనుంజయ, టి.ప్రేంగౌడ్, దుంబాల ఝాన్సీరెడ్డి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.





రైతులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## భూ భారతి చట్టం-2025పై అవగాహన కార్యక్రమం

బుద్వేల్ ఏప్రిలో30(ప్రబాత ఉదయం) : భూ భారతి ద్వారా భూ సమస్యలన్నింటికి పరిష్కారం లభిస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ లో బుధవారం భూ భారతి చట్టం -2025 పై రాజేంద్రనగర్ మండలం లోని రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, ధరణి చట్టంతో రైతులు ఇబ్బందులు వద్దారని. ఇప్పుడు భూ భారతి తో సమస్యలు దూరం కానున్నాయన్నారు. భూ భారతి ద్వారా భూమి సమస్యలు ఉన్న రైతులు సులభంగా తమ సమస్యలకు పరిష్కారం కనుగొనె అవకాశం ఉందన్నారు. తహసీల్దార్ దగ్గర ఏదైన పొరపాటు జరిగితే ఆర్డీవో దగ్గర దరఖాస్తు చేసుకోవచ్చని, ఆర్డీవో దగ్గర పొరపాటు జరిగిం దని అనిపిస్తే నేరుగా కలెక్టర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి, తహసీల్దార్ బి.రాములు, వ్యవసాయాధికారి కవిత, నారింగ్ మార్కెంట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.





ఎంపీ బలరాం నాయక్ ను సన్మానిస్తున్న యువకులు. ఎంపీ బలరాం నాయక్ తో అప్పారెడ్డి గూడెం మహేందర్.. బుద్వేల్ లో గృహ ప్రవేశానికి హాజరైన ఎంపీ బలరామ్ నాయక్

## బుద్వేల్‌లో ఓ శుభ కార్యానికి హాజరైన ఎంపీ బలరామ్ నాయక్‌ను కలిసి సన్మానించిన స్థానిక యువకులు

బుద్వేల్, ఏప్రిల్ 30(ప్రభాత ఉదయం) : బుద్వేల్ లో ఓ గృహప్రవేశానికి హాజరైన ఎంపీ బలరాం నాయక్ ను స్థానిక యువకులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దీప్తి సురేష్ లతో పాటు బండ్లగూడెం ప్రసాద్, అప్పారెడ్డి గూడెం మహేందర్, రెబ్బ దాసు, గజ్జల ప్రమోద్, గుంటి రవీందర్ లు ఉన్నారు.





## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటిన గద్వాల జిల్లా విద్యార్థులు

**పదవ తరగతిలో గద్వాల జిల్లా 32వ నుంచి 26వ స్థానం: 10.36% పెరుగుదలతో ఉత్తమ ఫలితం**

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30(ప్రభాత ఉదయం) పదవ తరగతి పరీక్షలో 91.74% ఉత్తీర్ణతతో జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలో 26వ స్థానాన్ని సాధించినట్లు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024%-%25 విద్యా సంవత్సరానికి పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లా 91.74% ఉత్తీర్ణత శాతం సాధించి రాష్ట్రవ్యాప్తంగా 26వ స్థానంని దక్కించుకుందని తెలిపారు.గత సంవత్సరం 81.38% ఉన్న ఉత్తీర్ణత ఈ సంవత్సరం 91.74%కి పెరిగి,ఏకంగా 10.36 శాతం పెరుగుదల నమోదైందని తెలిపారు.జిల్లాలో మొత్తం 7569 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా,3759 మంది బాలురు, 3810 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.బాలురలో 89.49%, బాలికలలో 93.96% ఉత్తీర్ణత శాతం నమోదైందని తెలిపారు.విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో,పాఠశాలల పర్యవేక్షణ,ప్రధానోపాధ్యాయులతో సమీక్షలు,మౌలిక వసతుల అభివృద్ధి,హాజరు పెంపు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరం 32వ స్థానంలో ఉన్న గద్వాల జిల్లా ఈ సంవత్సరం 26వ స్థానానికి చేరడం ఒక మంచి అభివృద్ధి సూచికగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు కలసి చూపిన కృషి వల్లే ఈ ఉత్తమ ఫలితాలను సాధించగలిగామని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాల కోసం మరింత కృషి చేసి విద్యా రంగాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.పదవ తరగతి ఫలితాల్లో విజయ సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30(ప్రభాత ఉదయం) బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు మంచి ప్రతిభ కనబరిచి 200 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 174 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు ఉత్తీర్ణత శాతం 27% ఈ ఫలితాలలో మా పాఠశాల విద్యార్థులు ఎస్ అక్షయ 566 సాధించి %యశీస్త్రబశ్రీఖఎమ్ఖ% గద్వాల జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలల లో మొదటి స్థానం పొందింది అలాగే అఖిలాభాయ్ 549 మార్కులు అరవింద 548 మార్కులు సాధించారు మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు సాధించారు వీరిని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించింది




## పదవి విరమణ చేసిన ఆర్టీసీ ఉద్యోగి శివారెడ్డి

**శివారెడ్డి, మహేశ్వరమ్మ దంపతులను సన్మానించిన కుటుంబ సభ్యులు**

కొత్తకోట, ఏప్రిల్ 30(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన స్వర్గీయ రామచంద్రారెడ్డి రెండవ కూతురు మహేశ్వరమ్మ భర్త శివారెడ్డి కర్నూల్ పట్టణ ఆర్టీసీ డిపో 2 పదవి విరమణ చేశారు. పదవీ విరమణ చేసిన శివారెడ్డి దంపతులను సోదరుడు, బి ఆర్ ఎస్ నాయకులు మూలమాల్ల యుగేందర్ రెడ్డి ,ధర్మారం మోహన్ రెడ్డి , నరసింహారెడ్డి ,గిరిజదంపతులు సన్మానించి శేష జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



శివరాం పల్లి వద్ద బుదవారం తగుల బడుతున్న కారు

### వక్స్ చట్ట సవరణ బిల్లు 2025కు నిరసనగా

# కరెంటు ఆపి వేసి చీకటిలో ఉన్న ముస్లింలు

బుద్వేల్, ఏప్రిల్30(ప్రభాత ఉదయం) : వక్స్ సవరణ బిల్లు 2025 ను వ్యతిరేకిస్తు ఆల్ ఇం డియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఇచ్చిన పిలపు మేరకు బుధవారం రాత్రి 9:00 గంటల నుంచి 9:15 నిమిషాల వరకు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని సులేమాన్ నగర్, శాస్త్రీపురం డివిజన్లలో ముస్లీం సోదరులు కరెంటు సరఫరాను ఆపి వేసి నిరసన తెలిపారు. శాస్త్రీపురం కాలనీలో నివాసం ఉండే మజ్లిస్ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కూడా తన నివాసంలో కరెంటు నిలిపి వేసి నిరసనలో పాల్గొన్నారు. సులేమాన్ నగర్ డివిజన్ వాటర్ ట్యాంకు వద్ద శాసనమండలి సభ్యుడు మీర్జా రహ్మత్ బేగ్, నాయకులు నవాజుద్దీన్, మహ్మద్ ముర్తుజా అలీ తదితరులు కరెంటు ఆపి వేసి నిరసన లో పాల్గొన్నారు. వక్స్ చట్ట సవరణ బిల్లు - 2025 రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని గుర్తు చేశారు. ప్రధానమంత్రికి తమ నిరసనను తెలపడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగించన్నారు..



శాస్త్రిపురం లోని తన ఇంటి వద్ద కరెంటు ఆపివేసి నిరసన తెలుపుతున్న మజ్లిస్ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ



సులేమాన్ నగర్ లో నిరసనలో పాల్గొన్న శాసన మండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్, నాయకులు నవాజుద్దీన్, మహ్మద్ మూర్తుజా అలీ లు

## రౌడీ షీటర్ ఖూనీ గౌస్‌తో పాటు అతని అనుచరులకు జీవిత ఖైదు

బుద్వేల్, ఏప్రిల్ 30(ప్రభాత ఉదయం) : పలు కేసులతో సంబందం ఉన్న పేరు మోసిన నేరస్థుడు, రౌడీషీటర్ గా ఉన్న చింతల్ మెట్ నివాసి మహ్మద్ గౌస్ పాషా అలియాస్ షేక్ గౌస్ పాషా అలియాస్ ఖూనీ గౌస్ (26) తో పాటు అతని అనుచరులు మహ్మద్ సోహెబ్ ఆలియాస్ టిట్టు, మహ్మద్ నజీరుద్దీన్ అలియాస్ సామ్ లకు కోర్టు బుధవారం యావజ్జీవ కారాగార శిక్ష తో పాటు జరిమాన విదిస్తూ తీర్పు చెప్పారు. వివరాలను రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ఓ ప్రకటనలో వెల్లడించారు. 2023 లో సర్వర్ ఖాన్ అనే యువకుణ్ణి ఖూనీ గౌస్ తో పాటు మహ్మద్ సోహెబ్, మహ్మద్ నజీరుద్దీన్ లు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గోల్డెన్ హైట్స్, జనచైతన్య కాలనీ మూసీ వాటర్ పాల్స్ వద్ద దారుణంగా హత్య చేశారు. నిందితుడు ఖూనీ గౌస్ అలవాటు పడ్డ నేరస్థుడు. అతనిపై 28 క్రిమినల్ కేసులు ఉన్నాయి. వాటిలో 18 ప్రాపర్టీ అఫెన్సెస్, ఆరు ఇతర క్రిమినల్ కేసులు, రెండు అటెంప్ట్ మర్డర్ కేసులు, ఒక అత్యాచారం కేసు, ఒక హత్య కేసులలో అతను నిందితుడు. పోలీస్ కస్టడి లో ఉండి కూడా ఖూనీ గౌస్ అతని గ్యాంగ్ సభ్యులతో రీల్స్ చేసి సోషల్ మీడియా లో అప్లోడ్ చేసేవారని పోలీసుల విచారణలో తేలింది. రాజేంద్రనగర్ పోలీసులు ఖూనీ గౌస్ పై సీరియస్ యాక్షన్ తీసుకుని కోర్టులో హాజరు పరిచారు.

### వరంగల్ సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రికి

# మోక్షం ఎప్పుడో...?

**కాంగ్రెస్ ప్రభుత్వం ఆస్పత్రి ప్రారంభోత్సవానికి చర్యలు చేపట్టాలని కోరుతున్న ప్రజలు**



వరంగల్, ఏప్రిల్ 30, (ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ నగరంలో సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలని లక్ష్యంతో వరంగల్ కాకతీయ మెడికల్ యూనివర్సిటీ పక్కనే ఉన్న సెంట్రల్ జైలును తొలగించి ఆ ప్రాంతంలో నిర్మిస్తున్న సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు నాలుగు సంవత్సరాలు గా కొనసాగుతూనే ఉన్నాయి. 2021 జూన్ 22న అప్పటి ముఖ్యమంత్రి ఈ ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 2 ,000 పడకల సామర్థ్యంతో, మూడు బ్లాకులుగా ,34 విభాగాల్లో 60 ఎకరాల స్థలంలో 24 అంతస్తులతో నిర్మాణం చేపట్టారు .2023 లోనే ప్రారంభమవుతుందని అనుకున్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఆసుపత్రికి మోక్షం లభిస్తుందేమోనని ప్రజలు అనుకున్నారు. అయినప్పటికీ ఇంకా పనులు జరుగుతూనే ఉన్నాయి .ఈ ఆస్పత్రి ప్రారంభమైతే తెలంగాణకు రెండో రాజధానిగా చేలామణి అవుతున్న వరంగల్ కు తలమానికంగా ఆస్పత్రి ఉంటుంది. ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల నుండి కాకుండా మహారాష్ట్ర నుండి రోగులురావడం జరుగుతుంది. ప్రస్తుతం ఉన్న ఎంజీఎం హైదరాబాద్ తర్వాత అతిపెద్ద ఆస్పత్రిగా పేరుపొందింది. ఈ ఆసుపత్రి రోగులకు సరిపోకపోవడంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం మంచి ఉద్దేశం అయినప్పటికీ సంవత్సరాలు గడుస్తున్న పూర్తి చేయకపోవడం అంతర్యమేమిటో అని ప్రజలు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. మెడికల్ యూనివర్సిటీ అందుబాటులో ఉండడంతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని పలు జిల్లాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టి పనులు పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

# మాకివ్వరూ ఇందిరమ్మ ఇళ్ళు

**కాచెన్ పల్లి గ్రామ దళితుల ఆవేదన**

**ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయకపోవడంపై అసహనం**




చెన్నూర్, ఏప్రిల్ 30. (ప్రభాత ఉదయం) : చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నమ్మకాన్ని వమ్ము చేస్తూ పలు గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాసులకు కక్కుర్తి పడి ఇందిరమ్మ ఇళ్ళ మంజూరులో భారీ అవకతవకలకు పాల్పడుతున్నట్లుగా చెన్నూరు మండలంలో చర్చనీయాంశం అవుతుంది. ఇటీవలే ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అవకతవకలు జరగగా, మండలంలోని కిష్టంపేట, సుద్దాల, ఎర్రగుంటపల్లి వంటి గ్రామాల్లో ప్రజలు ఆందోళనలు సైతం చేపట్టగా, కాచెన్ పల్లి గ్రామంలో మరోమారు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో జరిగిన అవకతవకలు తెరపైకి వచ్చాయి. పూరి గుడిసెల్లో జీవనం సాగించే పలువురు దళితులను అనర్హులుగా పేర్కొంటూ, గ్రామంలోని అగ్రవర్ణ కులాలకు చెందిన పలువురు బడా బాబులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడంపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నేతకాని వాడలో ఒక్కరికి కూడా సరైన ఇళ్ళు లేనప్పటికీ గ్రామ కమిటీ సభ్యులు తమ వాడకు ఒక్క ఇళ్ళు కూడా మంజూరు చేయకపోవడం దారుణమని, ఒక్కో ఇందిరమ్మ ఇంటికి గానూ 50వేల నుండి 1లక్షా వరకు ఒప్పందాలు కుదుర్చుకొని ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులమైన తమ లాంటి అబాగ్యులకు అధికారుల సహకారంతో ప్రభుత్వ పథకం అమలవకుండా చేస్తున్నారని, ఇప్పటికైనా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి స్పందించి ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో విచారణ జరిపి ఇళ్ళు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయ్యేలా చూడాలని, లేని పక్షంలో నిరుపేదలైన తమ గ్రామస్తులకు న్యాయం జరిగే వరకు ఎంత దూరం అయినా వెళ్తామని, అవసరం అయితే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి తమ గోడు వెళ్ళబోసుకుంటామని గ్రామస్తులు హెచ్చరించారు.



కలెక్టర్ సంతోష్

## పదవ తరగతిలో గద్వాల జిల్లా 32వ నుంచి 26వ స్థానం

**10.36% పెరుగుదలతో ఉత్తమ ఫలితం**

పదవ తరగతి పరీక్షలో 91.74% ఉత్తీర్ణతతో జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలో 26వ స్థానాన్ని సాధించినట్లు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024%-%25 విద్యా సంవత్సరానికి పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లా 91.74% ఉత్తీర్ణత శాతం సాధించి రాష్ట్రవ్యాప్తంగా 26వ స్థానంని దక్కించుకుందని తెలిపారు.గత సంవత్సరం 81.38% ఉన్న ఉత్తీర్ణత ఈ సంవత్సరం 91.74%కి పెరిగి,ఏకంగా 10.36 శాతం పెరుగుదల నమోదైందని తెలిపారు.జిల్లాలో మొత్తం 7569 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా,3759 మంది బాలురు, 3810 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. బాలురలో 89.49%, బాలికలలో 93.96% ఉత్తీర్ణత శాతం నమోదైందని తెలిపారు.విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో,పాఠశాలల పర్యవేక్షణ,ప్రధానోపాధ్యాయులతో సమీక్షలు,మౌలిక వసతుల అభివృద్ధి,హాజరు పెంపు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరం 32వ స్థానంలో ఉన్న గద్వాల జిల్లా ఈ సంవత్సరం 26వ స్థానానికి చేరడం ఒక మంచి అభివృద్ధి సూచికగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు కలసి చూపిన కృషి వల్లే ఈ ఉత్తమ ఫలితాలను సాధించగలిగామని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాల కోసం మరింత కృషి చేసి విద్యా రంగాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.పదవ తరగతి ఫలితాల్లో విజయ సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608